క్లుప్తంగా

ఒక నామినేషన్ ఉపసంహరణ

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి దాఖలైన నామినేషన్లలో మంగళవారం ఇండిపెండెంట్ అభ్యర్థి సపావత్ మధు తన నామినేషన్ ఉపసంహరించుకున్నట్లు రిటర్నింగ్ ఆఫీసర్, ఆర్‌డీఓ జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. మొత్తం 40 మంది నామినేషన్లు దాఖలు చేయగా 35 మంది బరిలో నిలిచారు. వారిలో ఒకరు ఉపసంహరించుకోగా 34 మంది బరిలో ఉన్నట్లు ఆయన తెలిపారు. కాగా నామినేషన్ల ఉపసంహరణకు 15వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు గడువు ఉన్నట్లు ఆయన తెలిపారు.

క్షేత్రపాలకుడికి ఆకుపూజ



ఆంజనేయస్వామికి పూజలు చేస్తున్న భక్తులు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో క్షేత్రపాలకుడికి మంగళవారం రెండో ఆకుపూజను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం సుప్రభాతసేవ, పంచామృతాలతో అభిషేకం, గంధ సింధూరం తదితర పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గండు సైదులు, ఈఓ ఎంపి లక్ష్మణరావు, ఆకుపూజ దాతలు లక్ష్మీకాంతారావు– లక్ష్మీ దంపతులు, అర్చకులు హరీష్‌కుమార్‌చార్యులు, మనోహరాచార్యులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

కార్తీక మాసోత్సవాలు ప్రారంభం

హుజూర్‌నగర్ : పట్టణంలోని శ్రీపార్వతీ భీమలింగేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం కార్తీక మాసోత్సవాలు గోపూజతో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ప్రత్యేక పూజల్లో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సైదిరెడ్డి పాల్గొన్నారు. ఆలయ పాలకవర్గ సభ్యులు ఆయనను శాలువాతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు.పూజారులు, అధికారులు, పాలకవర్గం, భక్తులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకునేందుకే సహకార సంఘాలు

కోదాడరూరల్ : రైతులను అన్ని విధాలుగా ఆదుకునేందుకే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఏర్పాటు చేయడం జరిగిందని కాపుగల్లు పీఏసీఎస్ చైర్మన్ నంబూరి సూర్యం అన్నారు. మంగళవారం స్థానిక పీఏసీఎస్‌లో అఖిల భారత సహకార వారోత్సవాల సందర్భంగా సంఘం జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఎర్రవరంలో పీఏసీఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు సహకార జెండాను ఆవిష్కరించారు. ఆయా సొసైటీల సీఈఓలు, డైరెక్టర్‌లు, రైతులు పాల్గొన్నారు.

రేపు టీడీపీ ఆత్మీయ సమ్మేళనం

చిలుకూరు : కోదాడలో ఈ నెల 16వ తేదీన నిర్వహించబోయే టీడీపీ కోదాడ నియోజకవర్గ నాయకుల ఆత్మీయ సమ్మేళనంలో పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీలు ముత్తినేని సైదేశ్వరరావు, నంబూరి సూర్యం కోరారు. మంగళవారం చిలుకూరులో జరిగిన పార్టీ మండల ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర సెక్రటరీ భయ్యా నారాయణ, పార్టీ నల్గొండ పార్లమెంట్ జిల్లా కార్యదర్శి కొల్లు నర్సయ్య, చిలుకూరు గ్రామ శాఖ అధ్యక్షుడు కొండా సోమయ్య, మండల నాయకులు కొల్లు సత్యనారాయణ, కొల్లు భాస్కర్, మరీదు శ్రీను, షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాలు

మోతె : మండలంలోని విభళాపురం, అన్నారిగూడెం, మామిళ్లగూడెం గ్రామాల్లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగాయి. కార్యక్రమంలో ఎంపీపీ ముప్పాని ఆశ, జెడ్పీటీసీ పుల్లారావు, గుర్వారెడ్డి, ముదిరెడ్డి మధుసుదన్ రెడ్డి, మాతృనాయక్, సర్పంచ్‌లు అనిత వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరరావు, నాయకులు ఈదయ్య, అరుణమ్మ, కోటయ్య, యల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నాగదేవత విగ్రహ ప్రతిష్ఠకు ఏర్పాట్లు పూర్తి



కొండాపురంలో పునర్నిర్మించిన నాగదేవత ఆలయం

చిలుకూరు : మండలంలోని కొండాపురం గ్రామ శివారులో గల పురాతన నాగదేవత దేవాలయాన్ని గ్రామస్తులు దాతల సహకారంతో సుమారుగా రూ.50 లక్షలతో పునర్నిర్మించారు. ఈ నెల 16వ తేదీన నాగదేవత విగ్రహ ప్రతిష్ఠ చేసేందుకు ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. 15వ తేదీ నుంచి ఆలయ ఆవరణలో ప్రత్యేక పూజలు, హోమాలు ఉన్నట్లు సర్పంచ్ వేనేపల్లి సుగుణమ్మ, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 16న విగ్రహాల ప్రతిష్ఠతో పాటు అన్నదానం ఉన్నట్లు తెలిపారు. 17న నాగుల చవితిని ఘనంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

30న అరాచక బీఆర్‌ఎస్‌కు వీడ్కోలు

- హుజూర్‌నగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

కోదాడ : పది సంవత్సరాల బీఆర్‌ఎస్ అరాచక పాలనకు ఈ నెల 30వ తేదీతో ప్రజలు వీడ్కోలు చెప్పనున్నారని, డిసెంబర్ 9వ తేదీన తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కాబోతుందని ఎంపీ, హుజూర్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం వైఎస్సార్‌టీపీ అనంతగిరి, చిలుకూరు, మునగాల మండలాల అధ్యక్షులు మాదాసు ఉపేందర్, అన్నబత్తిని వేణు, మోహన్ రెడ్డి, పలువురు యూత్ నాయకులు, కార్యకర్తలు ఆయన సమక్షంలో ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. ఈదుల కృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు కర్ల శ్యామ్‌సుందర్, స్మార్ట్, వరుణ్‌గౌడ్, అంబేద్కర్, రా మిరెడ్డి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

దేశంలో ఆదర్శవంతమైన పునరావాస కేంద్రాలు నిర్మించాం : ఉత్తమ్

హుజూర్‌నగర్ : పులిచింతల ముంపువాసుల కోసం



హుజూర్‌నగర్ : సభలో మాట్లాడుతున్న ఉత్తమ్



కోదాడ : కాంగ్రెస్ పార్టీలో చేరిన వారితో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

దేశంలోనే ఆదర్శవంతమైన పునరావాస కేంద్రాలు నిర్మించామని ఎంపీ ఉత్తమ్ అన్నారు. మంగళవారం చింతలపాలెం మండలం చింత్రియాలలో షేక్ అహ్మద్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌కు చెందిన దాదాపు వంద కుటుంబాల వారు ఆయన సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులిచింతల ప్రాజెక్టు నిర్వాసితులకు అప్పటి సీఎంలు, మంత్రులు చుట్టూ తాను తిరిగి దేశంలోనే ఆదర్శవంతమైన ఆర్‌అండ్‌ఆర్ సెంటర్లు ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక అప్పటి కలెక్టర్, అధికారులను తీసుకొచ్చి కిష్టపట్టె ప్రాంత ప్రజల సాగు, తాగు నీటి ఇబ్బందులు తీర్చానని చెప్పారు. అందుకే మీ అందరిని ఓటు అడిగే హక్కు తనకే ఉందని, అందరూ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు ఎస్.కొండారెడ్డి, చోక్లానాయక్, ఐ.నర్సింహామూర్తిశర్మ, పప్పుజాన్, మూలగుండ్ల కృష్ణారెడ్డి, తొండపు శ్రీనివాసరెడ్డి, సైయ్యద్ హుస్సేన్, నజీర్, దేవ భిక్షం, కార్యకర్తలు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : టీడీపీ నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్, మేళ్లచెరువు, మఠంపల్లి మండలాలలో పలు పార్టీల వారు మంగళవారం పట్టణంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో ఎంపీ ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో బీఆర్‌ఎస్‌కు చెందిన మలిదశ ఉద్యమకారుడు దుండిగల నారాయణ, మేళ్లచెరువు వార్డు సభ్యుడు సర్వయ్య యాదవ్, దారం మట్టయ్య, కుర్ర వెంకటేశ్వర్లు, మాగం నర్సింహారావు, వార్డు సభ్యులు నవీన్, కోటేశ్వరమ్మ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తన్నీరు మల్లికార్జున్, మహేష్, యడ్ల విజయ్, అదెర్ల శ్రీనివాస్‌రెడ్డి, కొండారెడ్డి, నర్సింహారెడ్డి, వెంకట్రావు, గురుస్వామి, సురేష్ తదితరులు పాల్గొన్నా రు. పట్టణంలో టీడీపీ కార్యకర్తలు కాంగ్రెస్‌కు మద్దతుగా నిర్వహించిన సమావేశంలో ఉత్తమ్ పాల్గొన్నారు.

దేశానికే దిక్సూచిగా సంక్షేమ పథకాలు

- హుజూర్‌నగర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి సైదిరెడ్డి



హుజూర్‌నగర్ : పార్టీలో చేరిన వారితో బీఆర్‌ఎస్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి

హుజూర్‌నగర్ : తెలంగాణలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే దిక్సూచిగా మారాయని హుజూర్‌నగర్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్, మేళ్లచెరువు, మఠంపల్లి, పాలకవీడు మండలాల్లో వివిధ పార్టీలకు చెందిన పలువురు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో రవినాయక్, ధరావత్ సైదా, మాలోత్ నాగా, గణేష్, హుస్యా, తుల్చా, ధీరావత్. పద్మ, సోమ్లి, జమ్లి, వేముల యాగప్ప, భూక్య కోటేష్, ధరావత్ సుక్కో, బానోతు నాగరాజు, గోపీనాథ్, సైపుల్లా, నవీర్, జావిద్, ఉపేందర్, హర్షద్, సాయినాథ్, అవినాష్, సోయల్ తదితరులు ఉన్నారు.

ప్రధాని మోదీతోనే దేశాభివృద్ధి సాధ్యం

- హుజూర్‌నగర్ బీజేపీ అభ్యర్థి శ్రీలతారెడ్డి



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న బీజేపీ అభ్యర్థి చల్లా శ్రీలతారెడ్డి

గరిడేపల్లి : ప్రధాని మోదీతోనే దేశంలో అభివృద్ధి సాధ్యమవుతుందని బీజేపీ హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా శ్రీలతారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పొనుగోడు, మర్రికుంట, గడ్డిపల్లి, కుత్బుషాపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రాన్ని కేసీఆర్ కుటుంబం దోచుకుంటుందని ఆరోపించారు. మిషన్ భగీరథ పేరుతో కేసీఆర్ కుటుంబం పెద్ద ఎత్తున దోపిడీ చేసిందన్నారు. గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు అందించడంలో బీఆర్‌ఎస్ విఫలం అయిందని అన్నారు. వీధికొక బెల్టుషాప్ పెట్టి ప్రజలను దోచుకుంటూ రోగాల పాలు చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లకు అవకాశం ఇచ్చారని అయినా అభివృద్ధి చేయలేదని, ఈ ఒక్కసారి బీజేపీకి అవకాశం ఇవ్వాలని, తనను గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పోకల వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు నర్సింగ్ అంజయ్య, మేకల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి

- కోదాడ బీఆర్‌ఎస్ అభ్యర్థి మల్లయ్యయాదవ్

నడిగూడెం : బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్ర అభివృద్ధి జరిగిందని బీఆర్‌ఎస్ పార్టీ కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు చెన్నకేశ్వాపురం, వేణుగోపాలపురం, బృందావనపురం గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా చెన్నకేశ్వాపురంలో ఆయన సమక్షంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు ధార లోకేష్, రత్నవరంనకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాసాని శ్రీనివాసరావుతో పాటు 40 కాంగ్రెస్ పార్టీ కుటుంబాల వారు బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి, ప్రధాన కార్యదర్శి బడేటి చంద్రయ్య, నాయకులు దేవబత్తిని సురేష్ ప్రసాద్, పొలడుగు ప్రసాద్, వెంకటేశ్వర్లు, రాజేష్, సతీష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీపీఎం గెలుపునకు కార్యకర్తలు కృషిచేయాలి

- సీపీఎం అభ్యర్థి మట్టిపల్లి సైదులు

నడిగూడెం : అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీని ఓడించాలని సీపీఎం కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి మట్టిపల్లి సైదులు కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు, కార్యకర్తలు తన గెలుపు కోసం కృషిచేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, నాయకులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, కొరట్ల శ్రీనివాస్, ఏనుగుల వీరాంజనేయులు, బెల్లంకొండ హనుమయ్య, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి

మునగాల : కోదాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని పార్టీ మండల నాయకులు కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని పలు వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీ నాయకులు నల్ల పాటి శ్రీనివాస్, ఉప్పుల జానకిరెడ్డి, కొప్పుల జైపాల్‌రెడ్డి, గండు అంజయ్య, పందిజాను, శెట్టి గిరి, నాగరాజు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ప్రచారం

నేరేడుచర్ల : కాంగ్రెస్ అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొణతం చిన వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపాలిటీలోని 12, 13, 14, 15 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించి మాట్లాడారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల సందీప్‌రెడ్డి, కౌన్సిలర్లు ప్రకాశ్, నాగయ్య, నాయకులు ఉన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న జడ్జి శ్యామ్‌సుందర్

కోదాడరూరల్ : విద్యార్థులు న్యాయ వ్యవస్థ, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని కోదాడ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి ఎస్.శ్యామ్‌సుందర్ అన్నారు. మంగళవారం పట్టణ పరిధిలోని కొమరబండలోని కేఎల్‌ఆర్ కాలనీలో గల తేజ విద్యాలయంలో భారతీయ న్యాయ వ్యవస్థ సాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడారు. న్యాయ అంశాలు, చట్టాలు, ప్రాథమిక హక్కులు, భారత రాజ్యాంగం, వ్యక్తుల సమస్యల పరిష్కారం కొరకు కావాల్సిన ప్రధాన మార్గాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ శరత్ బాబు, న్యాయవాదులు అనీత, యశ్వంత్, ఉయ్యాల నర్సయ్య, చలం, హనుమంతురాజు, పాఠశాల మార్గదర్శకులు సోమిరెడ్డి తదితరులు ఉన్నారు.

విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ



స్వపరిపాలన దినోత్సవంలో న్యూప్రజ్ఞ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు

నడిగూడెం : బాలల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, ఎస్‌వీ టెక్నో స్కూల్‌లో మంగళవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలో తమ తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సీహెచ్.ధనవిజయలక్ష్మి, ఎస్‌వీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ కాసాని ఉపేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

న్యూప్రజ్ఞ హైస్కూల్‌లో..

మునగాల : మండల కేంద్రంలోని న్యూప్రజ్ఞ హైస్కూల్‌లో మంగళవారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఇందులో భాగంగా విద్యార్థులు ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయుల వేషధారణలో విధులు నిర్వర్తించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కాంసాని కృష్ణమూర్తి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

సాయి గాయత్రి విద్యా నిలయంలో..

మండల కేంద్రంలోని సాయి గాయత్రి విద్యానిలయంలో విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలో తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అర్వపల్లి శంకర్, ఏఓ రెణబోతు ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మట్టపల్లిలో నిత్యకల్యాణం

మఠంపల్లి : మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శ్రీరాజ్యలక్ష్మి, చెంచులక్ష్మీ సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకల్యాణాన్ని అర్చకులు మంగళవారం వైభవంగా నిర్వహించారు. శ్రీస్వామిఅమ్మవార్లను నూతన పట్టువస్త్రాలతో అలంకరించి విష్వక్సేనునిపూజ, పుణ్యాహవచనం, రక్షాభందనం, రుత్విగ్వరణం, పంచగవ్యప్రాశన, మధుపర్కపూజ, మాంగల్యధారణను నిర్వహించారు. ఆలయ అనువంశిక ధర్మకర్తలు మట్టపల్లిరావు, విజ య్‌కుమార్, ఈఓ నవీన్, అర్చకులు భక్తులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి బలవన్మరణం



జానీపాష (ఫైల్)

అనంతగిరి : కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి బలవన్మరణానికి పాల్పడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాలు.. అనంతగిరి మండలంలోని గోండ్రియాల గ్రామానికి చెందిన పటాన్ జానీపాష(38)కు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఇతను గతంలో గ్రామ పంచాయతీ కార్మికుడిగా పనిచేసి ప్రస్తుతం ఖాళీగా ఉంటున్నాడు. కొంతకాలంగా కుటుంబంలో జరుగుతున్న గొడవలతో జానీపాష మనస్తాపానికి గురయ్యాడు. మంగళవారం ఉదయం భార్య వహీదాబేగంను కొండాపురంలోని పుట్టింటికి పంపించి తిరిగి గోండ్రియాలకు చేరుకున్నాడు. అనంతరం ఇంట్లోనే ఫ్యాన్‌కు ఏర్పాటు చేసిన ఇనుపరాడ్‌కు చీరతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సుమారు రెండు గంటల తర్వాత స్థానికులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఘటనపై మంగళవారం రాత్రి వరకు ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

హామీలు నెరవేర్చని బీఆర్‌ఎస్ ప్రభుత్వం



నియామకపత్రం అందజేస్తున్న ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు సైదులునాయక్

హుజూర్‌నగర్ : బీఆర్‌ఎస్ ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు తేజావత్ సైదులు నాయక్ ఆరోపించారు. మంగళవారం నియోజకవర్గంలోని మండలాల ఎస్టీ సెల్ అధ్యక్షులు, ఇతర బాధ్యులతో హుజూర్‌నగర్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకుల వైఫల్యాలను గిరిజన తండాల్లో విస్తృతంగా ప్రచారం చేసి కాంగ్రెస్ అభ్యర్థి ఉత్తమ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం పట్టణానికి చెందిన బానోతు వినయ్‌ను ఎస్టీ సెల్ పట్టణ అధ్యక్షుడిగా నియమిస్తూ నియామకపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు తేజవత్ రవినాయక్, వెంకటేశ్వర్లు నాయక్, రాములునాయక్, మధునాయక్, శివనాయక్, శ్రీనునాయక్, సందీప్‌నాయక్, రామ్‌లక్ష్మణ్, శివ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ విజయానికి కృషిచేయాలి

- మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు



కోదాడ : కౌన్సిలర్ రమణానాయక్‌ను కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే చందర్‌రావు

కోదాడ : కోదాడలో బీఆర్‌ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయి. తాజాగా కోదాడ మున్సిపాలిటీకి చెందిన ఇద్దరు బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు ఆధ్వర్యంలో ఆయన నివాసంలో జరిగిన కార్యక్రమంలో పట్టణంలోని 14వ వార్డు కౌన్సిలర్ కమదన చందర్‌రావు, 8వ వార్డు కౌన్సిలర్ బాణోతు రమణనాయక్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చందర్‌రావు మాట్లాడుతూ త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. త్వరలో మరికొంత మంది కౌన్సిలర్లు కూడా కాంగ్రెస్ పార్టీలో చేబోతున్నారని, త్వరలో కోదాడ మున్సిపాలిటీని కూడా కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని అన్నారు. కార్యక్రమంలో పాండురంగారావు, పెండెం వెంకటేశ్వర్లు, మదారు, కోటిరెడ్డి , కైలా స్వామినాయక్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమైంది



అనంతగిరి : కిష్టాపురంలో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి పద్మావతిరెడ్డి

- కోదాడ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పద్మావతి



కోదాడ : 20వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

అనంతగిరి : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమైందని కోదాడ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మావతిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం మండలంలోని గోండ్రియాల, కొత్తగూడెం, లకారం, శాంతినగర్, కిష్టాపురం, చనుపల్లి, పాలారంతండాలో ఆమె పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలతో ప్రజలకు ఎంతో మేలు జరగనుందని తెలిపారు. తాను స్థానికంగా ఉండనని ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చేస్తున్న అబద్ధపు ప్రచారాలను ఖండించారు. ఉత్తమ్‌తో పాటు తాను రెండు నియోజకవర్గాలతో పాటు జాతీయ స్థాయిలో నాయకత్వం వహిస్తున్నామని, ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. గతంలో రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ ఎన్నో గొప్ప ప్రాజెక్టులను కట్టిందని, ఉచిత కరెంట్‌తో పాటు ఎరువుల సబ్సిడీ, ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించిందన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచితంగా బస్సు సౌకర్యం కల్పిస్తుందన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా ప్రతి మహిళకు నెలకు రూ.2500లతో పాటు రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తుందన్నారు. గృహజ్యోతి పథకంలో భాగంగా ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత కరెంట్, రైతు భరోసా పథకంలో భాగంగా ఎకరాకు రూ.15వేలు, వ్యవసాయ కూలీకి రూ.12 వేలు, ఇళ్లు లేని వారికి ఇంటి స్థలం, ఇంటి నిర్మాణం కొరకు రూ.5 లక్షలు ఇస్తుందన్నారు. కార్యక్రమాలలో పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బుర్ర సుధారాణిపుల్లారెడ్డి, ఎంపీపీ చుండూరి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ కోణతం ఉమ, గునుకుల గోపాల్‌రెడ్డి, బాణోతు బాబ నాయక్, గుర్రం వెంకటరెడ్డి, స్వరూపరెడ్డి, నర్సింహారెడ్డి, రవినాయక్, నెల్లూరి వినయ్, తదితరులు పాల్గొన్నారు.

పద్మావతిని భారీ మెజార్టీతో గెలిపించాలి

కోదాడ : కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ నాయకులు కోరారు. మంగళవారం పట్టణ పరిధిలోని 20 వార్డులో గడపగడపకు 6 గ్యారంటీల పేరుతో ముమ్మర ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పారీ సీతయ్య, కాంపాటి శ్రీనవాస్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం

చిలుకూరు : మండలంలోని రామాపురం గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పద్మావతి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చెయ్యి గుర్తుకు ఓటు వేసి పద్మావతిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జనపనేని జానకీకృష్ణారావు, కాంగ్రెస్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే ప్రజలకు మేలు

కోదాడరూరల్ : కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి అన్నారు. మంగళవారం గుడిబండలో పద్మావతిరెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ లంకెల అలివేలు మంగమ్మ, తూమాటి నాగిరెడ్డి, ఝాన్సీ, శ్రీనివాసరెడ్డి, రమాదేవి, నరసింహారెడ్డి, తదితరులు ఉన్నారు.

జనసేన పార్టీని ప్రజలు ఆదరించాలి

- కోదాడ అభ్యర్థి మేకల సతీష్‌రెడ్డి



మునగాల : కొక్కిరేణిలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న జనసేన అభ్యర్థి సతీష్‌రెడ్డి

మునగాల : అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన, బీజేపీ పొత్తులో భాగంగా కోదాడ నియోజకవర్గంలో జనసేన పార్టీ పోటీలో ఉందని, జనసేనను ప్రజలు ఆదరించాలని జనసేన పార్టీ అభ్యర్థి మేకల సతీష్‌రెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని తిమ్మారెడ్డిగూడెం, గణపవరం, కొక్కిరేణి గ్రామాల్లో బీజేపీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులు ఎన్నికల్లో విచ్చలవిడిగా డబ్బు వెదజల్లి గెలవాలనే ప్రయత్నాలు ముమ్మరం చేశారని ఆరోపించారు. ప్రజలు జనసేనను ఆశీర్వదించి ఓట్లు వేసి గెలిపిస్తే కోదాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీజేపీ కోదాడ నియోజకవర్గ నాయకురాలు నూనె సులోచన, మండల అధ్యక్షుడు భద్రంరాజు కృష్ణప్రసాద్, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు బాదె అంజి, నాయకులు భరత్, గోపి, ప్రమీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం



హుజూర్‌నగర్ : బాలల దినోత్సవంలో జాతీయ నాయకుల వేషధారణలో విద్యార్థులు

కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలో ఆకట్టుకున్నారు. –సాక్షి నెట్‌వర్క్



మేళ్లచెరువు : ఐడియల్ హైస్కూల్‌లో ఫ్యాషన్ షోలో పాల్గొన్న చిన్నారులు



గరిడేపల్లి : సెయింట్ జోసెఫ్ పాఠశాలలో..



గరిడేపల్లి : రాయినిగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో..



హుజూర్‌నగర్‌రూరల్ : అమరవరంలో..



మఠంపల్లి : పెదవీడులో..